శ్రీ శివ శంకర (యమ భయ నివారణ) స్తోత్రమ్ -

- భావార్థముతో. -



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ శివశంకర (యమ భయ నివారణ) స్తోత్రమ్

- భావార్థముతో. -

01. అతిభీషణ కటుభాషణ యమకింకరపటలీ
కృతతాడన పరిపీడన మరణాగమ సమయే।
ఉమయాసహ మమ చేతసి యమశాసన నివసన్
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

ఓ ఈశ్వరా, నా మరణ సమయము ఆసన్న మయినపుడు, ముసుగులను ధరించి భయంకర రూపులైన యమభటులు, తమ కటువైన మాటలతో, నన్ను హింసలకు గురిచేసేవేళ, తండ్రీ నీవు పార్వతీదేవితో కలసి నా మనస్సులో ప్రవేశించి, అక్కడ వసించి, మృత్యుదేవతను నియంత్రించి నా బాధలను తొలగించుము.

02. అసదింద్రియ విషయోదయ సఖసాత్కృతసుకృతేః
పరదూషణ పరిమోక్షణ కృతపాతక వికృతేః।
శమనానన భవకానన నిరతేర్భవ శరణం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

శివశంకరా, నీ దయవలన మా బాధలు ఆనందముతో కూడిన దీవెనలుగా మారి, ఇతరులను నిందించే నా పాపములను, పరిహరించి, జనన మరణ కీకారణ్యమునుండి విముక్తి కలిగించి, ప్రశాంతమైన జీవితమును ప్రసాదించుము.

03. విషయా(యో)భిధ బడిశాయుధ పిశితాయిత సుఖతో
మకరాయిత మతి సంతతి కృతసాహస విపదమ్।
పరమాలయ పరిపాలయ పరితాపిత మనిశం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

మాంసము, ఇంద్రియములతో కూడిన ఈ శరీరముపై మోహమును నీ శూలాయుధముతో తొలగించి మొసళ్ళతో కూడిన ఈ సంసారములో సైతము ప్రశాంతమైన జీవితమును ప్రసాదించి, దయనీయమైన నా మనస్సు అనే మందిరములో వసించి నా దుఃఖములను దూరము చేయుము.

04. దయితా మమ దుహితా మమ జననీ మమ జనకో
మమ కల్పిత మతి సంతతి మరు భూమిషు నిరతమ్।
గిరిజాసుఖ జనితాసుఖ వసతిం కురు సుఖినం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

నాకు అత్యంత ప్రియుడు, తల్లి, తండ్రి, సంతానము, ఎడారిలో నేను రక్షణకొరకు భావించే దైవము, పార్వతీదేవికి అత్యంత సుఖదాయకుడైన నిన్ను, నా బాధలను తొలగించి, నా గృహమును సంతోషముతో నింపవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

05. జనినాశన మృతిమోచన శివపూజననిరతేః
అభితోదృశ మిదమీదృశ మహమావహ ఇతి హా।
గజ కచ్ఛప జనితశ్రమ విమలీకృత సుమతిం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

గజచర్మధారియై, నిర్గుణుడై, నిరాకారుడై, జగదీశ్వరుడైన ఈశ్వరుడు తనను ఆరాధించే వారిని, మరణబాధనుండి తప్పించి, పునర్జన్మము లేకుండా చేసి, నా బాధలను తొలగించి, నా మనసుకు ప్రశాంతతను కలిగించుగాక.

06\. త్వయితిష్ఠతి సకలస్థితి కరుణాత్వని హృదయే
వసుమార్గణ కృపణేక్షణ మనసా శివ విముఖమ్।
అకృతాహ్నిక వసుపోషక మవతాత్ గిరిసుతయా
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

సర్వమును తనలోనే ఇముడ్చుకుని, దయాసముద్రుడై, తనను గురించి ఒక క్షణమైనా ఆలోచంచనివారికి భిన్నముగా ప్రవర్తించే, వేదస్వరూపుడై, పార్వతీనాధుడైన ఈశ్వరుడు నాబాధలను తొలగించి నన్ను కరుణించుగాక.

07\. పితరావితి సుఖదావితి శిశ్నునా కృతహృదయౌ
శివయా సహ భయకే హృది జనితం తవ సుకృతమ్।
ఇతి మే శివ హృదయం భవ భవతాత్తవ దయయా
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

ఇంటిలోని పెద్దల మనసులకు సంతోషము కలిగించే సంతానమును ప్రసాదించి, తన దయచేత భక్తులకు శరణాగతిని ప్రసాదించి, తనను మనసులో నిలుపుకున్న వారికి జనన మరణ భయమునుండి విముక్తి ప్రసాదించే శివశంకరుడు నా బాధలను తొలగించి, నన్ను ఆశీర్వదించుగాక.

08. శరణాగత భరణాశ్రిత కరుణామృత జలధే
శరణం తవ చరణౌ శివ మమ సంసృతివసతేః।
పరిచిన్మయ జగదామయ భిషజే నతిరావతాత్
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

దయామృతసాగరుడై, తనను శరణన్న వారిని కరుణించి రక్షించి అటువంటివారికి శివ సాయుజ్యమును ప్రసాదించి, వ్యాధులతో బాధపడుతున్న వారిని తన నాదముతో ఆరోగ్యమును చేకూర్చే వైద్యుడైన ఈశ్వరుడు నా బాధలను తొలగించి నన్ను కరుణించుగాక.

09. వివిధాధిభి రతిభీతర కృ(త)తాధిక సుకృతం
శతకోటిషు నరకాదిషు హతపాతక వివశమ్।
మృడ మామవ సుకృతీభవ శివయా సహ కృపయా
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

అనేక రకములైన భయములను పారద్రోలి, అదృష్ట ప్రదాతయై, నిస్సహాయులై బాధపడుతున్న వారిని దయతో కరుణించి, కోట్లకొలది సంవత్సరములు అనుభవించవలసిన నరకలోక బాధలను తప్పించి, పునర్జన్మము లేకుండా చేసే శంకరుడు నా బాధలను తొలగించి కరుణించుగాక.

10. కలినాశన గరలాశన కమలాసన వినుత
కమలాపతి నయనార్చిత కరుణాకృతిచరణ।
కరుణాకర మునిసేవిత భవసాగర హరణ
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

కలిదోషములను హరించి, కాలకూట విషమును స్వీకరించి, బ్రహ్మచే ఆరాధించబడి, దయాసముద్రుడై, విష్ణువు చేత తన నేత్రార్పణచే పూజింపబడి, తన దయతో మహా మునులను, భక్తులను జనన మరణ సంసార చక్రమునుండి కాపాడే శివుని, నా బాధలను తొలగించి కరుణించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

11. విజితేంద్రియ విబుధార్చిత విమలాంబుజ చరణ
భవనాశన భయనాశన భజితాంగిత హృదయ।
ఫణిభూషణ మునివేషణ మదనాంతక శరణం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

తన పాద పద్మములు జితేంద్రియులైన జ్ఞానులచే అర్చించబడి, పునర్జన్మము లేకుండా చేసి, భయనాశకుడై, తన భక్తుల హృదయములో వసించువాడై, నాగాభరణుడై, మన్మథ సంహారియైన ఈశ్వరుని, నా బాధలను తొలగించి కరుణించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

12. త్రిపురాంతక త్రిదశేశ్వర త్రిగుణాత్మక శంభో
వృషవాహన విషదూషణ పతితోద్ధర శరణమ్।
కనకాసన కనకాంబర కలినాశన శరణం
శివ శంకర శివ శంకర హర మే హర దురితమ్॥

త్రిపురాసురులను సంహరించినవాడు, త్రిదశేశ్వరుడు, త్రిగుణాత్మక స్వరూపుడు, వృషభవాహనుడు, గరళకంఠుడు, దీనజనరక్షకుడు, కలిదోషములను హరించువాడు, కనకాంబరధారి అయిన శివశంకరుని నా బాధలను తొలగించి కరుణించ వలసినదిగా ప్రార్థిస్తున్నాను.

13. అతిదుర్నయ చటులేన్ద్రియ రిపు సఞ్చయ దలితే
పవి కర్కశ కటు జల్పిత ఖటగర్వ్ణ చలితే।
శివయా సహ మమచేతసి శశిశేఖర నివసన్
శివశంకర శివ శంకర హర మే హర దురితమ్॥

14. భవభఞ్జన సురరఞ్జన ఖలవఞ్చన పురహన్
దనుజాన్తక మదనాన్తక రవిజాన్తక భగవన్।
గిరిజావర కరుణాకర పరమేశ్వర భయహన్
శివశంకర శివ శంకర హర మే హర దురితమ్॥

15. శక్రశాసన క్రతుశాసన చతురాశ్రమ విషయే
కలి విగ్రహభవదుర్గ్రహరిపుదుర్బల సమయే।
ద్విజ క్షత్రియ వనితాశిశుదర కమ్పిత హృదయై
శివశంకర శివ శంకర హర మే హర దురితమ్॥

– – – = – – –

// ఇతి శ్రీ శివశంకర ఏవం యమ భయ నివారణ స్తోత్రం సంపూర్ణమ్ //

---॥---

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

